Regd. No. H. 18

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 13-11-70

నిర్మల వక్కపొడి
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోను: 795 & 796
4 పైసల పొట్లాలబదులు, తిరిగా 3 పైసల పొట్లాలు ప్రవేశపెట్టాము. 50 పొట్లాల ప్యాకెట్ రూ. 1-25 మా ఖాతాదారులు గమనించ గోరుతాము.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 45

13-11-70 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
THE ITALIAN JOB
ఇటాలియన్ జాబ్
అపరాధ పరిశోధక కలర్ చిత్రం

# దివాలాతీసిన నెల్లూరు మునిసిపాలిటీ!

## ప్రభుత్వం సహాయ పడకుంటే ఇదే దుస్థితట!

### 20 లక్షలు ఆదాయం-అందులో సిబ్బంది ఖర్చు 16 లక్షలు!

నె. ము. చే. (అంటే తెల్యుగదూ- మన నెల్లూరు మున్సిపల్ చేర్మెన్) ఆనం వెంకటరెడ్డిగారు వున్నట్టుండి బ్రెయిన్ వేవ్ వచ్చిందో ఏమో మొన్న ఆదివారం 'ప్రెస్ ఫంక్షన్' అంటూపిల్చి- వున్న పరిస్థితి ఇదీ, నేను ఛైర్మన్‌గా వుండడం తప్ప చేయగలిగిందేమీలేదు అని చెప్పి కూర్చున్నారు; వారి సైక్లోస్టయిల్డ్ పత్రికా ప్రకటనిచ్చి.

మేము ఆ సదరు 'ప్రెస్ ఫంక్షన్'కు హాజరుకాలేక పోయాముగాని, ఆయన జారీ చేసిన ఆ సదరు పత్రికాప్రకటనను సానుభూతితో ఆసాంతం వోపిగ్గా చదవగా అందులో పాజిటివ్‌గా మాకేమీ కనపడ్డేదు. అంతా పాతపాటే! మూడేళ్ళక్రితం పాత కమీషనర్‌గా పనిచేసిపోయిన ముత్తా గారి పరిపాలనపైన విరుచుకపడటంమినహా ఆయన కొత్తగా చెప్పింది మచ్చుకుకూడా ఏమీ కానరాలేదు.

పాతకమీషనర్ హయాంలో పలు రకాల ఋణాలక్రింద దాదాపు 30 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి అప్పుగా తెచ్చారనీ, పాతవాటితోకల్పి సంవత్సరానికి వడ్డీలు, యాన్యుయిటీలక్రింద ప్రభుత్వానికి 6½ లక్షలు కట్టవల్సివస్తున్నదనీ చెప్పుకున్నారు. అంతేకాదు మున్సిపాల్టీకి సంవత్సరానికి ఆదాయం (ప్రభుత్వం నుండివచ్చే గ్రాంట్లతో కల్పి) 20 లక్షలకు



"ఛైర్మన్‌గా వుండడంతప్ప నేను చేయగలిగిందేమీలేదు !"

మించడంలేదనీ, ఇందుకుగాను సిబ్బంది వ్యయం క్రిందనే 16 లక్షలు ఖర్చవుతున్నదనీ, ఇదిపోగా ఇక మిగిలేదేందిచెప్పండి- అని తననిస్సహాయతనుగూర్చి 'లబోదిబో' ధోరణిలో చెప్పుకున్నారు.

1968-69 లో మున్సిపాల్టి ఆదాయం 20 లక్షలా 47 వేలా 3 వందలా 47 రూపాయలా 22 పైసలుకాగా; సిబ్బంది వ్యయం 16 లక్షలా 57 వేలా నూట తెబ్బయ్యొక్క రూపాయలా 5 పైసలైందని తెలియజేస్తూ, ఇందులో రోడ్ల మెయిన్‌టెనెన్స్ క్రింద 1 లక్షా 30 వేలా 95 రూపాయలా 27 పైసలు ఖర్చుకాగా-ఈ పద్దులోకూడా రోడ్డు కూలీల జీతాలక్రిందే 1 లక్షా 23 వేలా 3 వందలా 22 రూపాయలా 87 పైసలు ఖర్చయిందట. అంటే దీనర్థం తాను అధ్యక్షుడుగా వచ్చిన మరు సంవత్సరం (ఆనం వెంకటరెడ్డి నె. ము. అధ్యక్షులైంది 1967 అక్టోబరు 13 తేదిన) రోడ్ల రిపేరు క్రింద 0.1 శాతం దామాషానకూడా ఖర్చు చేయలేకపోయినారన్నమాట. ఇదీ పరిస్థితి-అని వాపోయుకున్నారు.

మున్సిపల్ మాజీ కమిషనర్ ముత్తా హయాంలో పదేపదే జరిగిందన్న దుష్పరిపాలన తన హయాం కొచ్చేసరికి ఆగిపోయిందనుకోడానికి ఆస్కారమేమైనా వుందా అనుకుంటే అట్లాంటిది జరగలేదనేదే పలువురి అభిప్రాయం.

ఇటీవలనే 7-8 నెలల ఇవతల రోడ్ల రిపేర్లపేర కొంతడబ్బు ఖర్చు చేయించారు. ఈఖర్చు సక్రమంగా జరిపించారని ఆయన సన్నిహిత మిత్రులుకూడా అనలేరు. ఈ రోడ్ల రిపేర్లపేర, రోడ్డు ప్యాచ్‌వర్కులపేర తోలించిన కంకర పరిపించిందిపోగా ఇంకా అక్కడక్కడా గుట్టలు అట్లనే వున్నాయి. ఈ గుట్టల్ని పరిశీలిస్తే ఎవరికైనా అర్థమవుతుంది - దుష్పరిపాలన యేరూపంలో ప్రత్యక్షమవుతుందేది! అది కంకరరాకాదు, క్వారీమెటలూకాదు. పట్టి దుమ్ము మట్టి, చేయి అరచేయంతటి ప్రమాణంలో వుండే రాళ్ళు. ఇట్లా వున్నకొద్ది డబ్బును ఎంతో ఎకనామికల్‌గా వాడాల్సిందిపోనిచ్చి మున్సిపాల్టి సొమ్మును తన హయాంలో కూడా ఇట్లా రాళ్ళపాలు కానివ్వడం వుచితమా చెప్పండి? ఇటీవల కౌన్సిలర్ల సమావేశంలో కూడా ఈ విషయం చర్చకొచ్చినపుడు ఛైర్మెన్ చక్కకీసకొన్నది లేదు, ఆయన చెప్పిన సమాధానం సంతృప్తికరంగానూ లేదు. పిల్చిన టెండర్లకూ, తోలిన కంకరకూ ఎక్కడా సంబంధం లేనపుడు ఆ కంట్రాక్టరుగారి బిల్లుల్ని చెల్లించకుండా ఆపుచేయించవచ్చుగదా! మచ్చుకు పేర్కొనబడిన సాదృశ్యమే యిది. మరి పదేపదే అప్పుడెప్పుడో ఎవరి హయాంలోనో దుష్పరిపాలన జరిగిందనీ, తన హయాంలో అంతా సలక్షణంగా జరిగిపోతున్నదనీ మనల్ని నమ్మమంటే ఎట్లాచెప్పండి?

ఇకపోతే ఖర్చులకు తగిన ఆదాయం వుండడంలేదు అనే వాదన పోకటివుంది. ఆదాయాన్ని తన హయాంలోనైనా పెంపుచేసే మార్గంలేదా? ఉంటే ఛైర్మెన్‌గారు అందుకుచేసిన కృషినిగూర్చి సదరు 'ప్రెస్ ఫంక్షన్' లో తెలియజేసివుంటే పాఠకులం కాస్త సంతృప్తిపడి వుండేవారు. అట్లాంటిదేమీ జరిగినట్టులేదు. అసలు కృషిచేయడ

—తరువాత 7 వ పేజీలో



స్వర్గవాసియైన జవహర్‌జీకి స్మృత్యంజలి

నెహ్రూ 81 వ జన్మదినోత్సవం రేపే

## విద్యాశాఖ నిర్బాధ్యత- విద్యార్థుల ఘోష!

మన విద్యాశాఖ అధికారుల కింత నిర్బాధ్యతైపోయిందేమిటి! ఇంత దిక్కు దివాణం లేకుండా పోయిందేమిటి!

10, 11, 12 తరగతుల పబ్లిక్ పరీక్షలు 9 తేది ప్రారంభమయ్యాయి. అందరూ ప్రయివేటుగా కూర్చునే విద్యార్థులు. తమ తమ దరఖాస్తు ఫారాల్లో సీట్లు సెంటర్లు కోరుకుంటారు. టైంటేబిలు, సెంటరు పది రోజుల ముందే విద్యార్థులకు తెలియజేయబడడం ఆనవాయితీ. కాని ఈ సారి కోరిన సెంటరు ఇవ్వకుండా, ఇచ్చిన సెంటరు

—తరువాత 6 వ పేజీలో




మొలగొలుకుకు వ్యాపించివున్న
తెల్ల తెగులు
వోము పిప్పి
తాటాకు తెగుళ్లను
ఎంటోరిన్ 25%
ఎండ్రిన్ తో తక్షణం నివారించుకోండి!

వరి తెగుళ్లన్నింటికి అద్భుతంగా పనిచేస్తున్నది. ఎంటోమావారి బి. హెచ్.సి. 10% కూడా మావద్ద వున్నది. ఎండ్రిన్ కొనునప్పుడు డబ్బామీద "ఎంటోమా" గుర్తును తప్పక గమనించండి!
ట్రేడ్ మార్కు

ఇన్సెక్టిసైడ్స్ అండ్ అలైడ్ కెమికల్స్, మద్రాసు-45.
— దొరకుచోటు —
రైతుడిపో దొరశాను - నెల్లూరు.
ఫోను: 556.
ENTOMA

ద్వారక
(చంద్రభవన్ ప్రక్కన)
మఫత్‌లాల్ గ్రూపు ఆఫ్ మిల్సు,
ట్రంకురోడ్డు :: నెల్లూరు.
అన్నియు క్రొత్త క్రొత్త వుత్సాహకరమైన రకములు తెచ్చియున్నాము.
మిల్లు, గవర్నమెంటు, నిర్ణయించిన ధరలే.
తాము విచ్చేసి చూడండి.

